'ప్రజావాణి'కి కివెల్లువెత్తిన ఫిర్యాదులు

కంఠేశ్వర్, జనవరి 27 : ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 225 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీవో సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్, డీపీవో శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అటవీ అధికారుల దౌర్జన్యాన్ని అరికట్టాలని వినతి

ధర్పల్లి, జనవరి 27 : మండలంలోని ప్రాజెక్టు రామడుగు భూములపై అటవీ అధికారుల దౌర్జన్యాన్ని అరికట్టాలని, భూముల సమస్యలను పరిష్కరించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయకులతో కలిసి కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు రామడుగులో సర్వే నంబర్ 1150లో 2005 లో అప్పటి ప్రభుత్వం 250 మంది పేదలకు పట్టాలందించిందని, కొందరికి పట్టాదారు పాస్‌పుస్తకాలు కూడా వచ్చాయని తెపారు. అటవీ భూమి అంటూ అటవీ అధికారులు మొండి వైఖరికి పాల్పడుతూ రైతులను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేద రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, డివిజన్ నాయకుడు దామోదర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

మోస్రా (చందూర్), జనవరి 27 : మోస్రా మండలంలోని గోపూర్ గ్రామం ఐదుగురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, ఒకరికి షాదీముబారక్ చెక్కును ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడలో సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుత్ప విజయభాస్కర్‌రెడ్డి, అంబర్‌సింగ్, సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బోధన్ మండలంలో..

బోధన్ రూరల్, జనవరి 27: బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్ తండా తదితర గ్రామాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఏఎంసీ డైరెక్టర్ రవిదాస్‌నాయక్, నాయకులు టప్ప సాయిలు, సాయారెడ్డి పాల్గొన్నారు.

వీసీల నియామకంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

డిచ్‌పల్లి, జనవరి 27 : వర్సిటీల వీసీల నియామకం గవర్నర్లకు కట్టబెట్టే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం డిమాండ్ చేశారు. టీయూలో సోమవారం నిరసన చేపట్టి మాట్లాడారు. విద్యను మరింత కేంద్రీకరణ, కాషాయీకరణ చేసేలా బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాయకులు అంజలి, నవీన్, సాయి, చందు, సంజయ్, గౌతమ్, దినేశ్, రవీందర్‌పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ నిర్మాణ పనులకు భూమిపూజ

డిచ్‌పల్లి, జనవరి 27 : మండలంలోని ఘన్‌పూర్‌లో ప్రభుత్వ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులకు సొసైటీ డైరెక్టర్ సతీశ్‌రెడ్డి, వీడీసీ సభ్యులు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ షాదుల్లా, రామకృష్ణ, గ్రామపెద్దలు లింబాద్రి, భూపతి, రాజేందర్, హరీశ్, లక్ష్మి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండలానికి రూ.13.22 కోట్లు

ధర్పల్లి, జనవరి 27 : మండలంలోని 23 గ్రామపంచాయతీలకు పలు అభివృద్ధి పనుల కోసం రూ. 13 కోట్ల 22 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ తెలిపారు. మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, నాయకులు చెలిమెల శ్రీనివాస్, అబ్దుల్ హమీద్, బాలయ్య, జమీల్, పోతరాజు పాల్గొన్నారు.

శ్రీమహర్షి వైదిక ధర్మ ప్రచార సంస్థ వార్షికోత్సవం

సుభాష్‌నగర్, జనవరి 27 : వేదం సకల గ్రంథాల సారమని అధర్వణ వేద పండితుడు పుప్ప శ్రీనివాసశాస్త్రి అన్నారు. శ్రీ మహర్షి వైదిక ధర్మప్రచార సంస్థ వార్షికోత్సవాన్ని మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్ జోగుళాంబ ఆలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన మధుసూదన్ శర్మ, గణపతి శ్రీకాంత్ శర్మ, శ్రీనివాస శర్మ, రఘునాథ శర్మ, రణదీశ్ శర్మ, రాజగోపాలా చారి తదితరులు పాల్గొని మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం జిల్లా వాసులను నిర్వాహకులు సన్మానించారు.

కార్యక్రమంలో పాల్గొన్న పీఎఫ్ అధికారులు

మహీంద్రా షోరూంలో నిధి ఆప్కే నికత్

డిచ్‌పల్లి, జనవరి 27 : మండలంలోని బర్దిపూర్ శివారులో ఉన్న మహీంద్రా షోరూంలో పీఎఫ్ కార్యాలయ అధికారులు నిధి ఆప్కే నికత్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పీఎఫ్ అకౌంట్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, మేనేజర్ సురేందర్.. పీఎఫ్ చందాదారులు, పెన్షనర్ల సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రతినెలా 27న నిధి ఆప్కే నికత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఎఫ్ అధికారులు బాలనాథ్, ప్రవీణ్ లాల్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

సిరికొండ, జనవరి 27 : వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్సై రామ్ అన్నారు. మండలంలోని పందిమడుగు గ్రామంలో రోడ్డు భద్రత నిబంధనలపై సోమవారం అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వాడాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వాహనదారులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిరికొండ ఎస్సై రామ్

దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విశ్వవిద్యాలయానికి చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సునీత (ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల - ఆర్మూర్) ఎన్ఎస్ఎస్ కాంటినిజెంట్ లీజినల్ డైరెక్టరేట్ హైదరాబాద్ లీడర్‌గా వ్యవహరించగా.. టీయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా తరుణ్ పరేడ్‌లో పాల్గొన్నారు. వారిని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి అభినందించారు.

-డిచ్‌పల్లి, జనవరి27

పాఠశాల అభివృద్ధికి

యువకుల విరాళం

విరాళం అందజేస్తున్న వివేకానంద యూత్ కమిటీ ప్రతినిధులు

సారంగాపూర్, జనవరి 27 : మండలంలోని సారంగాపూర్ జడ్పీహెచ్ఎస్ అభివృద్ధికి స్థానిక వివేకానంద యూత్ కమిటీ ప్రతినిధులు సోమవారం రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. నగదును హెచ్ఎం లలితకు గ్రామపెద్దల సమక్షంలో అందజేశారు. యూత్ కమిటీ ప్రతినిధులు ఆంజనేయులు, అశోక్, రాజు, మహేశ్, సభ్యులను వీడీసీ ప్రతినిధులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటి, సుదర్శన్, అశోక్, నగేశ్ అభినందించారు.

కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

వినాయక్‌నగర్, జనవరి 27 : నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కంఠేశ్వర్‌కు చెందిన వెంకరత్నం నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌రోడ్డులోని కేసీఆర్ చౌరస్తా వద్ద ఆదివారం సాయంత్రం నడుచుకుండూ రోడ్డు దాటుతున్నాడు. అతివేగంగా వచ్చిన కారు వెంకటరత్నంను ఢీకొట్టి, కుడి కాలుపై నుంచి కారు చక్రాలు వెళ్లడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ ఆపకుండా పారిపోయాడు. క్షతగాత్రుడిని స్థానికులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించి, డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, ప్రమాదానికి కారణమైన కారు కోసం అన్వేషిస్తున్నారు.

నేడు రుద్రూర్‌లో 'రైతునేస్తం'

రుద్రూర్, జనవరి 27 : మండలకేంద్రంలో నేడు (మంగళవారం) రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రంలోని రైతువేదికలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, వేసవిలో పంటల సాగుపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన రైతులు రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏవో సాయికృష్ణ, ఏఈవో వెంకటేశ్ సూచించారు.

బడి బయటి పిల్లల గుర్తింపు సర్వే

సర్వేలో పాల్గొన్న ఎంఈవో శ్రీనివాస్

చందూర్, జనవరి 27 : మండలంలోని ఘన్‌పూర్‌లో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో బడి బయటి పిల్లల సర్వే చేశారు. చదువుపై పిల్లలు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

4, 5వ తేదీల్లో నీలకంఠేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు

సుభాష్‌నగర్, జనవరి 27 : జిల్లాకేంద్రంలోని నీలకంఠేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు, రథసప్తమిని ఫిబ్రవరి 4, 5వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రవీందర్ గుప్తా సోమవారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని శుభ్రం చేసి, రంగులతో తీర్చిదిద్దుతున్నారు. రథానికి సోమవారం పూజలు చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

డిచ్‌పల్లి, జనవరి 27 : ఖమ్మంలో నేడు (మంగళవారం) నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ ఐక్యతా సభ కరపత్రాలను పీడీఎస్‌యూ - టీయూ నాయకుడు అక్షయ్ సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. విడివిడిగా కొనసాగిన రెండు పీడీఎస్‌యూ సంస్థలు ఐక్యం అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దేవిక, బిందు, నిఖిల్, రాజేందర్, ఆకాశ్ పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

డిచ్‌పల్లి, జనవరి 27 : మండలంలోని సుద్దపల్లిలో ఫ్రెండ్స్ క్రికెట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీశ్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బహుమతులు స్పాన్సర్ చేసిన సుద్దపల్లి గ్రామ యువకుడు పిట్ల క్రాంతికుమార్‌ను అభినందించారు. నిర్వాహకులు పవన్, విజయ్, రాజు, వినోద్‌రెడ్డి, కళ్యాణ్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

రెంజల్, జనవరి 27: మండలంలోని సాటాపూర్ గ్రామ ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థులకు ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజుద్దీన్ సోమవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఎంఐఎం పార్టీ విద్యార్థుల ఉన్నత చదువులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. పార్టీ నిజామాబాద్ నగర అధ్యక్షుడు షకీల్‌ఫాజిల్, మాజీ డిప్యూటీ మేయర్ మీర్‌మాజాజ్‌అలీ, బోధన్ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ సమీ, మండలాధ్యక్షుడు ఇంతేహాజ్‌బేగ్, ఎంఈవో ఆంజనేయులు, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల సోమలింగంగౌడ్, కిశోర్‌కుమార్, జిల్లా మాజీ అధ్యక్షుడు ఇల్తెపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్రవైద్య శిబిరం

పరీక్షిస్తున్న వైద్యుడు

ఆర్మూర్‌టౌన్, జనవరి 27: మండలంలోని అంకాపూర్ గ్రామంలో వేముల లచ్చాగౌడ్ - సత్తెమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ వైస్ చైర్‌పర్సన్ చంద్రకళ సోమవారం తెలిపారు. అవసరం ఉన్న వారికి మందులు అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై దృష్టి సారించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్, జనవరి 27: రైతులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో సోమవారం ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఉద్యానవన శాఖ, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి రైతు సమీక్ష నిర్వహించారు. రైతులు పంట మార్పిడీ విధానం పాటించాలన్నారు. తీగజాతి కూరగాయల సాగునకు ప్రభుత్వపరంగా సబ్సిడీ అందించన్నుట్లు తెలిపారు. పైలట్ కింద రైతులు సుమారు అర ఎకరంలో కూరగాయలు పండిస్తే, ప్రోత్సాహం కింద 50 శాతం సబ్సిడీ అందించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఇందుకోసం రైతులు ఆయా మండలాల వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్, బోధన్ ఏఎంసీ చైర్‌పర్సన్ అంకు సంధ్యాదాము, ఉద్యానవన శాఖ బోధన్ డివిజన్ అధికారి వహీద్ ఉజ్మా, వ్యవసాయాధికారులు సంతోష్, సిద్ది రామేశ్వర్, ఏఈవోలు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు గడుగు గంగాధర్, ఏసీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పటిష్టతకు చర్యలు చేపట్టాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీటీఎఫ్ నాయకులు

బోధన్, జనవరి 27: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ పటిష్టతకు చర్యలు చేపట్టాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శంతన్ డిమాండ్ చేశారు. సోమవారం బోధన్ పట్టణంతో పాటు పలు మండలాల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్‌లో డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసరి పెంటన్న, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమాజీ తదితరులు ఉన్నారు.

యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయుల నిరసన

- పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఆందోళన
- తహసీల్ కార్యాలయాల్లో వినతిపత్రాల అందజేత

కమ్మర్‌పల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

పోతంగల్/ కోటగిరి/ బాల్కొండ/ మోర్తాడ్/ శక్కర్‌నగర్/ రెంజల్/ ముప్కాల్, జనవరి 27: యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను (యూపీఎస్)వ్యతిరేకిస్తూ పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. కేంద్రప్రభుత్వం సీసీఎస్‌కు బదులుగా యూపీఎస్‌ను అమలుచేస్తున్నదని, రాష్ట్రప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలన్నారు. పోతంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పీఆర్టీయూ పోతంగల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామారావు, మండల అసోసియేట్ అధ్యక్షుడు అంజద్, మండల మహిళా కార్యదర్శి సారాజాయ్, హనుమాండ్లు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు. కోటగిరిలో తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు బర్ల సాయిలు, ప్రధాన కార్యదర్శి ఉదయచంద్ర, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంగరాజు, శానం సాయిలు, సుధీర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్షాద్, రవీందర్, కృష్ణమోహన్, ఎండీ పాషా, సుమన, సుచిత్రవాణి, రాజు, మల్లికార్జున్ పాల్గొన్నారు.బాల్కొండ తహసీల్దార్ శ్రీధర్‌కు పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వేల్పూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.సురేశ్‌కుమార్, ఎం.ప్రశాంత్‌కుమార్, ఎ.రాంకిషన్, బి.శంకర్, జె.సుందర్, వకీల్ తదితరులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి తహసీల్దార్ ఆంజనేయులుకు పీఆర్టీయూ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధా కార్యదర్శి అంజాద్ సుల్తాన్, రాజేశ్వర్‌గౌడ్, నాగభూషణం, రోహిత్, నరేశ్, శ్రీనివాస్, రాజేశ్వర్ వినతి పత్రాన్ని అందజేశారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో బోధన్ డివిజన్ మాజీ ఇన్‌యార్జి ఎంబెల్లి శంకర్, అర్బన్, రూరల్ అధ్యక్షులు ఖైరాన్, థామస్, ప్రధాన కార్యదర్శులు పెంట గంగాధర్, ధన్‌రాజ్, ప్రాథమిక సభ్యులు కిషన్, సాయిలు వినతిపత్రాన్ని అందజేశారు. రెంజల్‌లో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పాత పింఛన్ విధానం కొనసాగించాలని తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు శంకర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల సోమలింగం గౌడ్, కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముప్కాల్ డిప్యూటీ తహసీల్దార్ పి.శ్రీకాంత్‌కు పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొండ్రు నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుండోజీ నరేందర్, సామ ప్రసాద్, తాడూరి లక్ష్మణ్, శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణ, మండల అసోసియేట్ అధ్యక్షుడు గండికోట రవి, కార్యదర్శి గంగారాజుల రాజేశ్ వినతిపత్రం సమర్పించారు.

బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు, పోతంగల్, ముప్కాల్‌లో తహసీల్దార్లకు..

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ

డైరీని ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

మోర్తాడ్, జనవరి 27: మోర్తాడ్ మండల విద్యా వనరుల కేంద్రం వద్ద పీఆర్టీయూ డైరీని మండల విద్యాధికారి సమ్మిరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మగ్గిడి ప్రవీణ, ప్రధాన కార్యదర్శి ప్రగత్‌కుమార్, బాధ్యులు సాయిరెడ్డి, నవీన్‌రెడ్డి, ప్రకాశ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న సుజాత సూర్యవంశీ

శక్కర్‌నగర్, జనవరి 27: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న 'లక్షడప్పులు- వెయ్యి గొంతులు' సభను విజయవంతం చేయాలని వికలాంగ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ పిలుపునిచ్చారు. ఆమె సోమవారం మాట్లాడారు. మాదిగలను ఐక్యం చేసేందుకు, ఎస్సీ వర్గీకరణ అమలులో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి వికలాంగ హక్కుల పోరాట సమితి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఆమెతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

బాల్కొండ, జనవరి 27: ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి సెయింట్ ఎలిజబెత్ పాఠశాల విద్యార్థులు ఎం.రూపశ్రీ, పి.మోక్ష, కె.నంది ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. నిజామాబాద్‌లో ఈనెల 23నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ టోర్నీలో ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారిని కరస్పాండెంట్ మేరి, హెచ్ఎం సుందరి, సిస్టర్ హేమలత, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, VENKAT REDDY CHINTHAKUNTA S/o. Gangaram (Old name) R/o. H.No.2-68/1, Mohammadapur (V), Bibipet (M), Kamareddy (Dist), I Have changed my name as CHINTHAKUNTA VENKATA RAMULU S/o. Gangaram (New Name)
NTZ-334446

WANTED

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రీడా సామగ్రి పంపిణీ

ఆర్మూర్‌టౌన్, జనవరి 27: ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ క్రీడాకారుడు దిలీప్ క్రీడా సామగ్రిని సోమవారం అందజేశారు. విద్యార్థులు ఆటల్లో రాణించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. హెచ్ఎం నరేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలతోపాటు చదువులోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో పీఈటీ రాజేశ్, వీడీసీ సభ్యుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అక్రమాలపై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు'



మాట్లాడుతున్న ప్రసాద్

ఆర్మూర్ టౌన్, జనవరి 27: ఆర్మూర్ సీఎస్ఐ చర్చి లో జరిగిన అక్రమాలపై ప్రశ్నిస్తే తనకు ఫోన్‌చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారని చర్చి డీసీ మెంబర్ రాంపల్లి ప్రసాద్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్మూర్‌లోని ప్రెస్‌భవన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవానంద్ ఎస్సీ సర్టిఫికెట్‌తో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ.. చర్చి నడుపుతున్నాడని అన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా.. ఉద్యోగం నుంచి సస్పెన్షన్ చేశారని చెప్పారు. స్టాలిన్ అనే వ్